# ప్రజాసేవకే జీవితం అంకితం

- కేసీఆర్ పాలనలో తెలంగాణ స్వర్ణయుగం
- వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఎవరెన్ని కుట్రలు చేసినా గెలిచేది బీఆర్ఎస్సే
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్, నవంబర్ 28 : మక్తల్ నియో జక వర్గ ప్రజలే కుటుం బంగాభావించి ప్రజా సేవకే నా జీవితం అంకితం చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మక్తల్ కన్యకా పర మేశ్వరి ఆలయం నుంచి రోడ్ షో నిర్వహిం చారు. ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ రోడ్‌షో నందినిన గర్, యాదవన గర్, మారుతీన గర్, నేతాజీన గర్, గాంధీచౌక్, రెడ్డి నగర్, ఆజాద్‌న గర్ మీదుగా అంబేద్కర్ చౌర స్తాకు చేరుకున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో స్వర్ణయోగంగా మారిం దన్నారు. కాంగ్రెస్ 58ఏండ్లలో చేయని అభివృద్ధిని కేసీఆర్ తొమ్మిదేండ్లలోనే చేసి చూపిం చారని తెలిపారు. 18ఏండ్లు తన వద్ద ఉంటూ వెన్నుపోటు పొడిచినప్పటికీ నా వెంట మక్తల్ నియోజకవర్గ ప్రజలు ఉన్నారన్నారు. మక్తల్ గడ్డ నాదేనని, జీవిం చినంత కాలం ప్రజా సం క్షేమానికి పాటుప డతానని తెలిపారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా ప్రజలు నావెంట ఉ న్నంత వరకు విజయం అడ్డుకో లేర న్నారు. రాష్ట్రంలో కులమత బేదాలు లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తు న్నారని పేర్కొ న్నారు. కాంగ్రెస్ కుల పిచ్చికి తోడు కర్ణాటక ముఖ్యమంత్రి మక్తల్‌కు వచ్చి అద్భుతమైన పాలన ఆ రాష్ట్రంలో అందిస్తు న్నామని అబద్ధాలు చెబుతున్నారని, అక్కడ జరు గుతున్న అభివృద్ధి ఏమిటే ప్రజలకు తెలుసన్నారు. అభివృద్ధి వైపు అడుగులేస్తున్న తెలంగాణను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తున్న దని, ప్రజలు అప్రమ త్తంగా లేక పోతే ఆగం చేస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరో సారిఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి, కౌన్సిలర్లు శ్వేతారెడ్డి, కలాల్ జ్యోతి, ఇర్ఫానా సుల్తానా, మొగులప్ప, రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశారెడ్డి, అమరేం దర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, చిన్న హనుమంతు, శంకర్, గాల్‌రెడ్డి, అన్వర్ హుస్సేన్, మహెమూద్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, వీరేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాధిక, నేతాజీ, ఈశ్వర్ యాదవ్, ఆనంద్, శివారెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.





మక్తల్ రోడ్‌షో లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఊట్కూర్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, హాజరైన జనం

### రైతు బంధు కావాలా.. రాబందులు కావాలా

ఊట్కూర్, నవం బర్ 28: రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు కావాలా.. రైతు బంధును అడ్డుకున్న రాబం దులు కావాలో ప్రజలు ఆలోచిం చుకో వాల న్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహిం చిన రోడ్ షోలో మాట్లాడుతూ కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపో వద్దని, కుల, మతాలకు తావు లేకుండా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాల న్నారు. అలాగే లక్ష్మీపల్లి, నిడుగుర్తి, బిజ్వారం, అవుసలోనిపల్లి, పెద్దజట్రం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు జనం ఘనంగా స్వాగతం పలికారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ అశో క్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పం చుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సూర్యప్ర కాశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవిం ద్‌కుమార్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, విజయసిం హారెడ్డి, గోవిం దప్ప, విజయభాస్కర్‌రెడ్డి, సాయిలు గౌడ్, శివరామరాజు, శివరా ములు, హన్మిరెడ్డి, వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో లోటుపాట్లు కనిపించొద్దు

- నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

మాగనూర్ నవం బర్ 28 : మోడల్ పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మాగనూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాలు 64, 65, 66, 67 లన్ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న సిబ్బందికి ఎన్నికల అధికారులకు పలు సూచనలిచ్చారు. మండలంలో ఉన్న మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాం ఛనీయ ఘటనలు జర గకుండా ఓటర్లకు, వృద్ధులకు, వికలాం గులకు మహిళలకు ఎలక్షన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కల గకుండా అన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిం చాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాం క్‌మిట్టల్, ఎంపీడీవో శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా ఫంక్షన్ హాల్ సీజ్

మక్తల్ అర్బన్, నవం బర్ 28: మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌ను సీజ్ చేసినట్లు ఏఆర్‌వో సువర్ణరాజ్ తెలిపారు. మంగళవారం మక్తల్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో లిక్కర్ సప్లై చేస్తుం డటంతో ఎస్ఎఫ్‌టి టీం అధికారి నరేం దర్ సీజ్ చేశారన్నారు. అనుమతి లభించే వరకు ద్వారకా ఫంక్షన్ హాల్ ఎస్ఎఫ్‌టీ టీం అదుపులో ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిందని ఎలాంటి ప్రచార ఆర్భాటాలు కని పిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియో జకవర్గ పరిధిలో ఐదు మోడల్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అందులో మాగనూర్ కేంద్రంలో నాలుగు కాగా ఒకటి మక్తల్ మహిళా మేనేజ్‌మెంట్ పోలింగ్ కేంద్రం బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. విక లాం గులకు మండలంలోని పెద్దజట్రంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు, యూత్ మేనేజ్‌మెంట్ కేంద్రం మక్తల్ మున్సిపా లిటీలోని చందా పూల్‌లో ఏర్పాటు చేశామని, ఇప్పటికి విక లాం గులు ముగ్గురు, వృద్ధులు ఓటు హక్కు విని యోగిం చుకున్నారు అని తెలిపారు. కాగా ద్వారాక ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు లిక్కర్ సప్లై చేసినట్లు సమాచారం.

## మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డి
- అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి
- : స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్



అత్మకూరులో రోడ్‌షో లో మాట్లాడుతున్న చిట్టెం సుచరితారెడ్డి, చిత్రంలో ఆంజనేయగౌడ్

ఆత్మకూరు, నవంబర్ 28: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేస్తామని ఎమ్మెల్యే చిట్టెం సతీమణి చిట్టెం సుచరితారెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన రోడ్‌షోకు చిట్టెం సుచరితారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. రెవెన్యూ డివిజన్ విషయంలోనూ మా శక్తివం చన లేకుండా కృషిచేసినందుకే సీఎం కేసీఆర్ సారే మక్తల్ సభలో తప్పక నెరవేరు స్తానని హామీ ఇచ్చార న్నారు. చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలిచిన నెల రోజుల్లోనే ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేస్తూ జీవోను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలో 100 పడకల దవా ఖాన నిర్మాణానికి మంత్రి కేటీఆర్ హామీఇచ్చిన విషయం గుర్తుచేశారు. ఆత్మకూరు నుంచి గద్వాలకు జూరాల మీదుగా వంతెన నిర్మాణానికి సహితం కృషిచేస్తామ న్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాతను మరో సారి గెలిపిం చాలని కోరారు. అన్ని వర్గాల వారిని సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సారును మరోసారి సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీని వాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరం జని, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాం త్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, అన్నిగ్రా మాల ప్రజా ప్రతి నిధులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే విజయానికి సోపానాలు

మాగనూర్ నవం బర్ 28: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి సోపానాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మంగళవారం మాగనూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస మండల అధ్యక్షుడు ఎల్లా రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి ఆయనతో పాటు ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పని లేదు. సీఎం కేసీఆర్ సారథ్యంలో చిట్టెం రామన్న హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్దే నిదర్శనమ న్నారు. చిట్టెం చాణక్యరెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులను వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలౌ తున్న సంక్షేమ పథకాలపై నిల దీయాల న్నారు. మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ ఓట్ల కోసం మాయ మాటలు చెప్పే మోసగాళ్ల బారిన పడకుండా ప్రజలతో కారు గుర్తుకు ఓటు వేయించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మాగనూర్, కృష్ణ మండల బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ గౌడ్ , ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్‌లు ఎంపీటీసీలు , బీ ఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాగనూరులో నిర్వహించిన ర్యాలీలో జనంతో చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి